ong-5_ong-5.qxd 4/6/2026 1:05 AM Page 1



## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఉలవపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాకిచెర్ల పంచాయతీలో 532 మందికి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీలో 1671 పాస్ పుస్తకాలకు గాను, ప్రస్తుతానికి ఎలాంటి తప్పులు లేకుండా 532 పుస్తకాలు రైతులకు అందజేసినట్లు చెప్పారు. మిగిలిన పుస్తకాల్లో తప్పులను సరిచేసి రైతులకు త్వరలోనే అందిస్తామన్నారు.రీసర్వే తప్పులను సరిచేసి, రైతులకు న్యాయం చేయడం కోసం త్వరలోనే అధికారులు గ్రామసభలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రైతు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్షురాలు ఎందేటి సుశీల, గంటా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సుదర్శి శ్రీను లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా 119వ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జె. పంగులూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



119 వ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు టిడిపి ఆఫీసులో క్లస్టర్ ఇంచార్జి కుక్కపల్లి ఏడుకొండలు బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు, భారదేశ మాజీ ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. ముద్దుగా బాబూజీ అని పిచేవారన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రద్దు చేసిన ఎస్సీలకు సంబంధించిన 29 సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి కృషితో ప్రతి ఎస్సీ, ఎస్టీ గృహాలకు పి.యం సూర్య ఘర్ పథకం కింద 1.75 వేల రూపాయలు విలువ కలిగిన సోలార్ ప్యానెల్స్ ను అమర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చింతల సహదేవుడు, ఏఎంసీ చైర్మన్ వరగాని పద్మ, అద్దంకి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, రాష్ట్ర బీ.సీ సాధికారిక నెంబర్ దాసరి హనుమంతరావు గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అద్దెపల్లి యోహాను, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేల్పుల మరియదాస్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల నాగేశ్వరరావు, గరిమిడి రాఘువ, అరికట్లవారిపాలెం మాజీ సర్పంచ్ ఉన్నం రవికుమార్, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి చిన్న, తెలగతోటి రాధా, డేవిడ్ పాల్, నరేంద్ర, రజినేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వలపర్ల భాస్కరరావు, సాయి వందనం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరంపై దాడి: అదుపులోకి 18 మంది

**ఒంగోలు క్రైమ్ ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ యు. సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, ఏఎస్ఐ మహబూబ్ బాషా మరియు సిబ్బంది కలిసి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరంపాడు గ్రామ పొలాల్లో కోడిపందెం స్థావరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న 18 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 9 కోళ్లు, 9 మోటార్ సైకిళ్లు మరియు రూ. 19,100/ నగదు స్వాధీనం చేసుకున్నారు.జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## ఘనంగా నల్లమోతు బాలపద్మావతిని సన్మానించిన ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు మండలంలోని యం.పీ.పీ. ఎస్. ముక్తి నూతలపాడు స్కూల్ నందు 38 సంవత్సరాలు వేలాది మందికి విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించిన శ్రీమతి నలమోతు బాల పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ ఆదివారం ఒంగోలు శంకర నారాయణ కళ్యాణమండపం నందు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు హాజరై సత్యసాయి మందిరం కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు సతీమణి నలమోతు బాల పద్మావతి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్‌రామ్

**- ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ 119 జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బిఎన్ విజయకుమార్**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని ఆ మహనీయుని జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆచరించాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు ఆదివారం ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్ నందు బాబు జగజీవన్ రామ్ 119వ జయంతిని పరిష్కరించుకొని ఆయన విగ్రహాలకు ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ తదితర దళిత నేతలతో కలిసి బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం పేదల హక్కుల కొరకు రాజకీయాల్లో ఉండే పోరాటం చేసిన మహనీయుడు బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధునిగా ఆదర్శ రాజకీయవాదిగా భారతదేశపు తొలి క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా కార్మిక చట్టాన్ని ఆమోదింపచేసిన మహనీయుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు అలాగే న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చట్టసభల్లో ఆమోదింప చేసిన ఘనత జగజీవన్ రావ్ కే దక్కుతుందన్నారు హరిత విప్లవం సందర్భంగా ఆహార శాఖామంత్రిగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తెచ్చి దేశంలో ఆహార కొరత లేకుండా కాపాడినటువంటి మహనీయుడని కృష్ణ ప్రసాద్ కొనియాడారు.ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ లాంటి మహోన్నత వ్యక్తిత్వాన్ని కలిగిన మహా మనిషి జగజ్జీవన్ రామ్ లాంటి వ్యక్తిని స్మరించుకుంటూ జయంతి కార్యక్రమం జరపడం తన అదృష్టం అని అన్నారు.ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ లాంటి మహోన్నత వ్యక్తిత్వాన్ని కలిగిన మహా మనిషి జగజ్జీవన్ రామ్ లాంటి వ్యక్తిని స్మరించుకుంటూ జయంతి కార్యక్రమం జరపడం తన అదృష్టం అని అన్నారు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన కాలంలో దేశంలో సామాజిక రుగ్మతలను రూపుమాపి సాంఘిక సమభావాన్ని పెంపొందించేందుకు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు దేశం పట్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి పట్ల తనదైన శైలిలో ప్రభుత్వ సారథిగా పనిచేశారన్నారు ఆయన చేసిన సంస్కరణల ఫలితాలను నేడు మనము అనుభవిస్తున్నామని దామచర్ల పేర్కొన్నారు రాజకీయాల్లోనూ ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని కొనసాగించిన నేత బాబు జగజ్జీవన్ రామ్ అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సహచరునిగా తగు సహకారం అందిస్తూనే కేంద్ర మంత్రిగా తనదైన శైలిలో అనేక సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత బాబు జగజీవన్ రావ్ కే దక్కుతుంది అన్నారు నేటి సమాజంలో ప్రజలందరూ వారు అందించిన రాజకీయ స్ఫూర్తితోనే అన్ని సంక్షేమ ఫలాలు అందరికీ సమపాళ్లలో అందుతున్నాయని అన్నారు ఇటువంటి మహానయుల త్యాగాలను గుర్తించి వాటిని నేటి సమాజంలో యువతకు స్ఫూర్తిగా నిలపడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు వారి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి వారికి నివాళులు అర్పించడం అందరూ కర్తవ్యం గా భావించాలని కలెక్టర్ రాజా బాబు కోరారు .సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధానిగా బాబు జగజీవన్ రావు చూపిన ఆదర్శవంతమైన పాలన భావితరాలకు చక్కని దిక్సూచి కావాలని కోరారు పిన్నవయసులోనే భారత పార్లమెంటులో ప్రవేశించి సుదీర్ఘకాలం మంత్రిగా అందించిన ఘనత బాబు జగజ్జీవన్ రామ్ దే అన్నారు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం అపూర్వమని సమాన హక్కుల సాధనలో బాబు జగజ్జీవన్ రావు పాత్ర చారిత్రాత్మకమైనదని నేటి రాజకీయ నాయకులకు ఆయన అనుసరించిన పాట మార్గదర్శకమని విజయ్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు వివిధ దళిత సంఘాల నేతలు పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు .



## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు

**చీమకుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ విగ్రహాల సెంటర్ నందు అణగారిన కులాల ఐక్యవేదిక అధ్యక్షులు బండ్ల కొండలరావు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా జెఏసి నాయకులు ఆయన విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప ప్రధానిగా దేశ పేద ప్రజల కోసం, సామాజిక సమానత్వం కోసం,బలహీన వర్గాల కోసం చేసిన సేవలు ,దళిత వర్గాల జాతుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, సామాజికవేత్త మద్దాలి మాధవరావు, మాల మహానాడు జిల్లా నాయకులు వేమా బాల కోటేశ్వరరావు,జేఏసీ కార్యదర్శి అత్యాల దావీదు, దళిత నాయకులు దాసరి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.దేవరాజు, గుత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**బల్లికురవ, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**

భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జయంతిని సమతా దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నామంటే, ఆయన ఘన కీర్తి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. ఏప్రిల్ 5,1908వ సంవత్సరంలో బీహార్‌లోని జోజ్పూర్ జిల్లాలో ఆయన జన్మించారన్నారు. సమాజ సేవకు, సమతా వాదానికి బాబుజీనిదర్శనం అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమికపోషించడమే కాకుండా, కార్మిక, రక్షణ శాఖమంత్రిగా, ఉప ప్రధానిగా, దేశానికిసమతా వాదంతో సుదీర్ఘంగా రాజకీయ సేవలు అందించిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్‌కు దక్కిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి



**కొనకనమిట్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి దివంగత బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రం కొనకనమిట్లలో ఘనంగా నిర్వహించారు. తొలుతఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పొదిలి ఏరియా సీపీఎంపార్టీ కన్వీనర్ పి.బాలనరసయ్య, వాగుమడుగు మాజీ సర్పంచ్ బూదాల జోసెఫ్ కమలాకర్‌రావులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయులని అన్నారు. అతి చిన్న వయసులో మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా పదవులు చేపట్టి అనేక కార్మిక చట్టాలను అమలు పరిచారని ఆయన సేవలను కొనియాడారు. సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ రూపకల్పన చేసి ప్రభుత్వ ఉద్యోగాలు రిజర్వుడు స్థానాలను రూపకల్పన చేసి పోరాడారని మాజీ ఎంపీటీసీ, వైకాపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంచికల చిన్న కోటేశ్వరరావు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ట్రైలర్ యూనియన్ మండల మాజీ అధ్యక్షులు పి.చిన్న, సీనియర్ పాత్రికేయులు, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు పీవీ కొండయ్య, సీపీఐ నాయకులు చేబ్రోలు సిద్దయ్య, మండల సీఐటీయు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు, ఎస్.వెలుగొండయ్య, పి.గంగయ్య, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సమానత్వానికి ప్రతిరూపం బాబుజగ్జీవన్‌రామ్



**పుల్లలచెరువు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానేత బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ యువత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు వక్తలు ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. భారత రాజకీయాల్లోనే కాకుండా, వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. సందర్భంగా లింగంగుంట రాములు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఆజన్మాంతం శ్రమించిన ధీశాలి బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ యువత చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బడిపాటిఓబులు, వెంకటేశ్వర్లు, బడిపాటి మరియదాసు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



**పుల్లలచెరువు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రైస్తవులు యేసుక్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకుంటూ ఈస్టర్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రార్థనా మందిరానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక గీతాలతో మార్మోగిపోయింది. యేసు లేచెను ఆదివారమున జయ జయ యేసు జయ యేసు అంటూ విశ్వాసులు ఉత్సాహంగా ఈస్టర్ ప్రత్యేక కీర్తనలు ఆలపించి వీధులలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రార్థనల సందర్భంగా యేసు క్రీస్తు త్యాగం, ఆయన పునరుత్థానం విశ్వాసులకు అందించే ఆశ, ధైర్యం విమోచన సందేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆర్.ఆనందరావు ప్రసంగిస్తూ ఈస్టర్ పండుగ యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు. యేసు క్రీస్తు సిలువపై మరణించి మూడవ రోజు తిరిగి లేచిన సంఘటన క్రైస్తవ విశ్వాసానికి పునాది అని తెలిపారు. పాపాల నుండి విముక్తి, నిత్య జీవానికి మార్గదర్శకత్వం యేసు పునరుత్థానం ద్వారా లభించిందని ఆయన అన్నారు. ప్రతి విశ్వాసి ప్రేమ, క్షమ, త్యాగం అనే విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఇక గుడ్‌ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు కూడా విశేషంగా ఆకట్టుకున్నాయి. యేసు సిలువపై పలికిన ఏడు మాటలు ఆధారంగా నిర్వహించిన ప్రత్యేక పరీక్షల్లో యువత,పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మొత్తంగా ఈస్టర్ వేడుకలు భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయి విశ్వాసుల హృదయాల్లో నూతన ఆశలను నింపాయి. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**మార్టూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మార్టూరుమండలంలోని చిమ్మిరిబండ గ్రామంలోఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆదేశాల మేరకు పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రావు 119వ జయంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్‌రామ్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పలువురునాయకులు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను గురించి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**లింగసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

లింగసముద్రం మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు, మాజీ ప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత బాబుజగ్జీవన్‌రామ్ 19వ జయంతి వేడుకలను ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి.బాలకోటయ్య, సర్పంచ్ యు.నాగేశ్వరరావు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి సంక్షేమానికి చేసిన గొప్ప నాయకుడు బాబుజగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. స్వాతంత్ర సమరయోధుడిగా దేశం కోసం పోరాడిన జగ్జీవన్‌రామ్ దళితుల హక్కులు, వారి అభివృద్ధి కోసం ముందుండి నడిపారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూకృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు, అఖండ భారతవనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ,టీడీపీ నాయకులు మద్దు బాలు, అడపా కృష్ణ,సీహెచ్ బ్రహ్మయ్య, యడవల్లి మురళి మాల్యాద్రి, కల్లగుంట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**మద్దిపాడు(సంతనూతలపాడు), ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మద్దిపాడులోని వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నాడు భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున ఆదేశాల మేరకు వైసీపీ నేతలు ఈ వేడుకలను నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బెజవాడ శ్రీరామమూర్తి, బొమ్మల రామాంజనేయులు, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దుడ్డువినోద్ కుమార్,జిల్లా కార్యదర్శి గుడ్డపాతలరవి, వైసీపీ నేతలు ఎన్.మహేష్‌బాబు, పల్లెపాటి అన్వేష్, మండవ బాలచంద్రమౌళి, వల్లపు వెంకటేశ్వర్లు, కే.రజిని, కే.ఏసోబు, పి.రామయ్య, పి.శ్రీనివాసరావు, మద్దినేని శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంగనాయకస్వామి చక్రస్నానం కార్యక్రమం

**- పుణ్యస్నానం అనంతరం గ్రామోత్సవం ద్వారా ఆలయానికి శ్రీరంగడు**

**- ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో చక్రస్నానం, గ్రామోత్సవం కార్యక్రమాలు**







**రాచర్ల, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి పుణ్యశుద్ధ జలంతో చక్ర స్నానమాచరించారు. శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఈ కార్యక్రమం ఆధ్యాత్మికంగా అత్యంత వైభవంగా జరిగింది. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామివారికి నీటి గుండంలోని పుణ్య జలంతో చక్ర స్నానం చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చక్ర స్నాన కార్యక్రమాన్ని వీక్షించారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా శ్రీరంగని మహిమతో నిండిపోయింది. ఈనెల 2వ తేదీన అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 5వ తేదీ చక్ర స్నానంతో ముగిశాయి. పుణ్య శుద్ధ జలంతో చక్ర స్నానం చేయించడం బ్రహ్మోత్సవాల్లో భాగమైనందున ఈ కార్యక్రమాన్ని వైభవంగా భక్తి భావంతో నిర్వహించి పుణ్యస్నానం ద్వారా స్వామివారిని పవిత్ర పరచి స్వామివారి ఉత్సవ మూర్తులను శ్రీరంగని ఆలయానికి చేర్చారు. దీంతో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు పూర్తి కావడంతో గ్రామోత్సవ కార్యక్రమానికి అధికారులు, కమిటీ సభ్యులు, భక్తులు, జేపీ చెరువు గ్రామ ప్రజలు సిద్ధమయ్యారు. చక్ర స్నాన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య, బ్రహ్మోత్సవ పండుగ అధికారి జంజనం శ్రీనివాసరావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఆర్కే చైతన్య, దేవస్థానం సిబ్బంది, పూజారులు, దేవస్థాన చైర్మన్ సిద్ధం నరసింహులు, పాలకమండలి సభ్యులు, గిద్దలూరు కోర్టు న్యాయాధికారి భరత్ చంద్ర, రాచర్ల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి, గిద్దలూరు ఏఎంసీ చైర్మన్ బైలడుగు బాలయ్య, నాయకులు కటిక యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, కుప్ప రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల విజయవంతం పట్ల

**అధికారులను అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల**





**రాచర్ల, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**

బ్రహ్మోత్సవాల విజయవంతంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ముగింపు వరకు అధికారులు చమటోడ్చి పనిచేశారని, వారి కృషివల్లే బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కార్యనిర్వాహణాధికారి మల్లవరపు నాగయ్య, ఆలయ అర్చక స్వామి సత్యనారాయణ చార్యులు, గిద్దలూరు రూరల్ సిఐ జె రామకోటయ్య, అర్బన్ సిఐ కె సురేష్, కంభం సిఐ కె మల్లికార్జున, రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావులను అభినందించి సత్కరించారు. మహోత్సవాల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందించి అధికారులను వెన్ను తట్టి నడిపించిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి దంపతులకు అధికారులు నాయకులు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరులో శ్రీసీతారాములు పట్టాబిషేకం

**- పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**



**కందుకూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

కందుకూరు పట్టణంలోని పెద్దబజారునందలి శ్రీకోదండరామస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని,శ్రీ సీతారాములను దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. టీటీడీ ఆగమ పండితులు గుడవర్తి అనంత వెంకట దీక్షితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యఆలయ కమిటీ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, సభ్యులు చిన అల్లూరయ్య, గుర్రం సింగయ్య, మురారిశెట్టి శ్రీను, మద్దాలి సురేష్ ,గుర్రం అల్లూరయ్య, ఆర్యవైశ్య నేతలు మురారిశెట్టి సుధీర్, మోదడుగు వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మినారాయణ, కోట కిషోర్, చీదెళ్ల వేణు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రాజా, మురారిశెట్టి శ్రీను, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, మద్దాలి రామకృష్ణ, టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీను, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రాం ప్రపంచ మేధావి - ఎమ్మార్పీఎస్ నేతలు



**కందుకూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రపంచమేధావి అని ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులుదేవరపల్లి బిక్షాలు,ఎమ్మార్పీఎస్ జాతీయఉపాధ్యక్షులు జల్దంకి నరసింగరావు అన్నారు. ఆదివారం ఆయన 119వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్,ఎంఈఎప్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగాకందుకూరు చర్చి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జల్దంకి నరసింగరావు, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఐజక్, నియోజకవర్గ అధ్యక్షులు జడ రాములు,నిరంజన్ కుమార్,కిరణ్ కుమార్, ఇర్మయా,సదానందం, జాన్సన్,డేనియల్, శ్రీనివాసరావు,ముత్తు,కిట్టు,వినయ్ మొదలగు వారు పాల్గొన్నారు

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో సంఘ కాపరులు కత్తి అబ్రహం, గంట ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తి తిరుపాలు మాట్లాడుతూ మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు యుగయుగాలకు యేసయ్య సజీవుడై ఉంటాడని అన్నారు. క్రీస్తు సమాధిలో నుంచి లేచి వచ్చిన శుభవేళ ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం తెలుగు బాప్టిస్టు చర్చిలో 200 మందికి కత్తి తిరుపాల్ ఆధ్వర్యంలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తి కిశోర్, కత్తి మత్తయ్య, వేసేపోగు నిరీక్షణ, ముద్ద యాకోబు, జుట్టుకే నాని, కత్తి జకరయ్య, గంట కమల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# బల్లికురవ వైసీపీ మండల కమిటీ రాజీనామా

**- అద్దంకి కార్యాలయంలో విలేకర్ల సమావేశం**



**బల్లికురవ, ఏప్రిల్5, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైసీపీఇన్‌ఛార్జి చింతలపూడి అశోక్‌కుమార్ నియంతృత్వ పోకడలకు నిరసనగా బల్లికురవ మండల వైసీపీ కమిటీ ఆదివారం సాయంత్రం రాజీనామా చేశారు. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి వైసీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, ఎస్సీసెల్ అధ్యక్షులు పత్తిపాటి అక్కయ్య,మహిళా సెల్,యువత నేతలు మూకుమ్మడిగా రాజీనామాను ప్రకటించారు. తాము పార్టీలోనే కొనసాగుతామని వివరించారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండదండలు అందిస్తున్న తమపై ఇన్‌చార్జి అశోక్‌బాబు కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తున్నారని, కనీసం గ్రామాలలో కార్యకర్తల యోగక్షేమాలు పట్టని ఇన్‌చార్జి తనదైన శైలిలో కుహనా రాజకీయాలు చేస్తూ పార్టీ పటిష్ఠతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఆది నుండి పార్టీ కోసం పని చేసిన వారిని అవమాన పరచటమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి స్థితిలో తాము పదవులలో కొనసాగటం భావ్యం కాదని వైదొలుగుతున్నట్లు వారు వెల్లడించారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామం లో వెలిసిన జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా తో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలోఅన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ సానె సురేష్, ఈవో నర్రానారాయణరెడ్డి, ఆర్ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.

## గంగా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాధవి



**తాళ్లూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త**

గుంటి గంగాభవాని అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు,వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షురాలు రోళ్ళ మాధవి. అనంతరం తీర్థ ప్రసాదరావు స్వీకరించారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ లీగల్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, లీగల్‌సెల్ సభ్యులు సుబ్బారెడ్డి, శివారెడ్డి, బాబురావు, మాజీ ఏపీపీ ఆదినారాయణలు ఉన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి



**తాళ్లూరు ఏప్రిల్ 5,ప్రభాతవార్త**

హిందువులంతా కలిసి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని రామచంద్ర రామానుజ జీయర్ స్వామి తెలిపారు. మండలంలోని విఠలాపురం గ్రామంలో గల వైకుంఠ రామాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, పుష్ప యాగం, ద్వాదశ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత విభూషిత త్రిదండి రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మరాహిత్యానికి ఉపయోగపడే కావ్యం రామాయణ మని ఆదరణ ప్రధానమైన కావ్యంగా దీన్ని ప్రతి ఒక్కరూ చదివి పాటించాలని తెలిపారు. అన్నదమ్ముల మధ్య సంబంధాలు,రాముడు అనుసర్చిన మార్గం,సత్యవాక్కు పరిపాలన, సనాతన ధర్మాన్ని గురించి వివరించడం జరిగింది. అమెరికాలో ఉంటున్న మారం అంజిరెడ్డి తన గ్రామం కోసం రామాలయాన్ని నిర్మించి సనాతన ధర్మాన్ని కాపాడటం అభినందనీయమని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



**తాళ్లూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త**

తాళ్లూరు గ్రామానికి చెందిన ఇడమకంటి రమాదేవి ( 50 ) ఆదివారం ఉదయం విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టుకి కొబ్బరి బొండాలు కోసే ప్రయత్నంలో పక్కనే ఉన్న విద్యుత్ లైన్ తగిలి మృతి చెందింది. షాక్‌కు గురైన వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు ఆమె భర్త బలరామి రెడ్డి ప్రభుత్వ పాఠశాల ఎదురుగా చిన్న దుకాణం నిర్వహిస్తుంటారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు.

## ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు



**బల్లికురవ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

ఈస్టర్ పర్వదిన వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని బల్లికురవ, వల్లపల్లి, వైదన, చెన్నుపల్లి, సూరేపల్లి, కొప్పెరపాలెం, మల్లాయపాలెం, అంబడిపూడి, ఉప్పుమాగులూరు తదితర గ్రామాలలో వేకువ జామున కొవ్వొత్తుల వెలుగులు ప్రదర్శిస్తూ, ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ ప్రార్థనలు చేశారు. క్రైస్తవ దేవాలయాలలోఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. ఏసుక్రీస్తు సిలువ మరణం తర్వాత, మూడవ రోజు మృత్యుంజయుడిగా తిరిగి లేచిన సందర్భంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. ప్రేమ,త్యాగం, శాంతిని బోధించిన యేసుక్రీస్తు మార్గాన్ని పాటిస్తూ ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈస్టర్ అనేది కొత్త ఆశకు జీవితానికి చీకటిపైవెలుగుసాధించిన విజయానికి ప్రతీకగా బోధకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో శాంతిర్యాలీలు,ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల

## మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యావేత్తలు కావాలి

**- సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ వెల్లడి**





**సంతనూతలపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరులు, విద్యావేత్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో దేశంలో ప్రతి ఒక్కరు విద్యావేత్తలుగా తయారు కావాలని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కోరారు. సంతనూతలపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మాజీ ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపికృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, మండల టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి కోటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి అశోక్, కోతి కోటేశ్వరరావు, సాదు కొండలరావు, అట్లూరి సుబ్బారావు, సీహెచ్ చేజర్లయ్య, ఎడ్లూరి నాగరాజు, గద్దె శ్రీధర్, టి.నరసింహారావు, మార్పుడి అంజయ్య, పాలపర్తి శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు. డాక్టర్ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. దేశంలోప్రతి ఒక్కరికి చదువు ఎంతో అవసరమన్నారు. నేడు దేశంలో జగ్జీవన్‌రామ్ 50 సంవత్సరాలు పాటు ఎపీగా పనిచేసి , 35 సంవత్సరాల పాటు వివిధ శాఖల్లో మంత్రులుగా పని చేసి ఎన్నో రంగాల అభ్యున్నతకు పాటుపడిన మహనీయుడని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలిపారు. ముఖ్యంగా తాను పని చేసిన ప్రతిశాఖలో నూరుశాతం రిజర్వేషన్ ను అమలు పరిచిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. ముఖ్యంగా టెలిఫోన్ రంగంలో నూరుశాతం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేసి ఎందరోఎస్సీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఘన విజయం పట్ల ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ప్రత్యేకంగా నిర్వాహకులను అభినందించారు. టీడీపీ బలోపేతానికి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. రాబోయే కాలంలో కూడాతిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. మొదట డాక్టర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కేక్‌ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ శిఖాకొల్లి వెంకట సుబ్బారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివారావు, మండల తెలుగు మహిళల అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల టీఎన్‌టీయూసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, సంతనూతలపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకేసుబ్బారావు, ఆలయాల చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు మల్లవరపు రామకృష్ణారెడ్డి, నాదెండ్ల ఆంజనేయులు, టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు, దావులూరి అనిల్ కుమార్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్‌బాబు, కొప్పోలు శ్రీనివాసరావు, బొడ్డపాటి చంద్రశేఖర్, మొలకలపల్లి శ్రీనివాసరావు, కొంకా చిన్నారావు, కొండ సింగ్ రాజు, పైడి యుగంధర్, కందుల రామారావు, బత్తుల శ్రీనివాసరావు,శేఖర్‌బాబు, మారెళ్ళ శ్రీనివాసరావు, సీహెచ్ వెంకట సుబ్బయ్య, ఆళ్ల అవినాష్, బ్రహ్మయ్య, బాబురావు, బి.రంగనాయకులు, ఇస్తర్ల శ్రీనివాసరావు, నందిగం కోటయ్య, మన్నం వెంకటరావు, ఎన్.ఝాన్సీ, కొత్తపల్లి పద్మావతి, నరసింహారావు, మార్పుడి జనార్ధన్, ఎన్.సుబ్బారెడ్డి, ఎం.బ్రహ్మయ్య, మద్దిరాల శ్రీనివాసరావు, మట్టా పోలిశెట్టి, రాంబాబు, తానికొండ సింగారావు తదితరులు పాల్గొన్నారు. మండల టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎస్సీ సెల్ నేతలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు.

mrk-7_mrk-7.qxd 4/5/2026 11:47 PM Page 1



# భక్తి శ్రద్ధలతో ఈస్టర్ ఆరాధనలు

**- పట్టణంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**



**మార్కాపురం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వివిధ చర్చిల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. పట్టణంలోని ఏబిఎం కాంపౌండ్‌లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్‌తో పాటు స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో విశ్వాసులు భారీగా తరలివచ్చి ప్రార్థనలు చేశారు. తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో చర్చి పాస్టర్ పులికూరి అమృత్ తేజ్ మాట్లాడుతూ సర్వమానవుల పాపాల విమోచన కోసం యేసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి, మూడవ రోజు పునరుత్థానం పొందిన దినమే ఈస్టర్ అని వివరించారు. క్రీస్తు పునరుద్ధానం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యువత, క్వయర్ సభ్యులు ప్రత్యేక గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, చర్చి అధ్యక్షులు దేవరకొండ సామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ ఆర్థర్, కార్యదర్శి పులుకూరి జయరావు, సభ్యులు డి బాబి, సతీష్, ప్రదీప్, పోలయ్య, విజయ్ కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు. అలాగే సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ఈస్టర్ ఆరాధనలో పాస్టర్ నార్నెపాటి విజయభాస్కర్‌రావు సందేశమిస్తూ, యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి సజీవుడిగా లేచినది పాపంపై విజయానికి ప్రతీకమని పేర్కొన్నారు. ఆయనను ఆరాధించే వారు కూడా పాపంపై విజయం సాధించే శక్తిని పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ కటికల చార్లెస్, వైస్ ప్రెసిడెంట్ బూదాల ప్రేమ్ కుమార్, సెక్రటరీ విడుదల ప్రసంగి, నూనె దేవిడ్ తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాపంపై విజయమే ఈస్టర్" అనే సందేశంతో భక్తులు ప్రార్థనలు నిర్వహించి ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# గాంధీ మున్సిపల్ పార్క్‌లో అపరిశుభ్రత

**- అధికారుల నిర్లక్ష్యంపై డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆగ్రహం**




**మార్కాపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంగా ఉన్న మార్కాపురం పట్టణంలోని గాంధీ మున్సిపల్ పార్క్ అపరిశుభ్రంగా మారినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్క్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ మొత్తం చెత్తా చెదారాలతో నిండిపోయిందని, మద్యం బాటిళ్లు, డిస్పోజబుల్ గ్లాసులు, టీ కప్పులు, పాత బట్టలు, జంతువుల మలంతో దుర్వాసన వస్తోందని తెలిపారు. ప్రజలు విశ్రాంతి తీసుకునే స్థలం ఇంత దయనీయ స్థితిలో ఉండడం బాధాకరమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాలు ఇక్కడ అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. గాంధీ మున్సిపల్ పార్క్ పరిశుభ్రతపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్ అబ్దుల్లా, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాసిం వలి, కేకేసి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలు గ్రామాభివృద్ధికి ఆదర్శం

**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**





**మార్కాపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
గ్రామాల అభ్యున్నతికి సర్పంచ్‌లు చేసిన కృషి ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సరైన సహకారం లేకపోయినా, కొన్ని సందర్భాల్లో అధికారులు రాజకీయ వివక్ష చూపినా సర్పంచ్‌లు వెనుకడుగు వేయకుండా తమ గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో సర్పంచ్‌లు తమ వ్యక్తిగత వ్యయంతో పాటు కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేశారని కొనియాడారు. రాష్ట్రంలో పాలన మారిన తరువాత కూడా ఒత్తిళ్లకు లొంగకుండా, పార్టీని వీడకుండా, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విశ్వాసం ఉంచి నిలబడినందుకు సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ రక్షణే లక్ష్యం

**- నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా చైర్మన్‌గా తంగిరాల అశోక్ రెడ్డి**



**మార్కాపురం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త**
నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ మార్కాపురం జిల్లా చైర్మన్‌గా తంగిరాల అశోక్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎన్‌డబ్ల్యూసీ రాష్ట్ర చైర్మన్ అంబటి నవ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు మరియు రాష్ట్ర చైర్మన్ నవ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంపదల సంరక్షణ, ప్రజల్లో అవగాహన పెంపు కోసం నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చేపడుతున్న కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# లూథరన్ దేవాలయంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**త్రిపురాంతకం, ఏప్రిల్ 5,ప్రభాతావార్త**
స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల పరిశుద్ధ లూథరన్ దేవాలయంలో స్థానిక సంఘ కాపరి రవి కిరణ్ ఆధ్వర్యంలో పవిత్ర ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రవికిరణ్ మాట్లాడుతూ భూమి మీద ఉన్న సర్వ మానవాళి పాపాలను పరిహారింపబడాలి అంటే ధర్మశాస్త్ర గ్రంథంలో వ్రాయబడిన రీతిగా ఒక పరిశుద్ధుని రక్తం చిందించుట ద్వారానే తప్ప వేరొక మార్గం లేకపోవడం వలన, తాను సృజించిన ప్రజల కోసం తన ఏకైక కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తుని ఈ భూమి మీదకు పంపుటద్వారా ప్రభువైన యేసుక్రీస్తు ప్రభులవారు ముప్పది మూడున్నర సంవత్సరాలు జీవించి, మూడున్నర సంవత్సరాలు ఎన్నో అద్భుతాలు, చనిపోయిన వారిని బ్రతికించి, కుష్ఠు రోగులను స్వస్థపరచి, రోగులను బాగుచేసి, భూమిమీద ఎవ్వరు చేయని ఆశ్చర్య కార్యాలు అనేకములు చేసి, చివరకు తన ప్రాణాన్నే భూమిమీద ఉన్న మానవాలికోసం ధారాపోసిన మహోన్నతుడు ప్రభువైన యేసుక్రీస్తు అని ఆయన కూడివచ్చిన భక్తులకు బోధించారు. ఈ క్రమంలోనే యేసుక్రీస్తు ప్రభులవారు శుక్రవారం నాడు మరణించి మూడవ రోజు ఐన ఆదివారం (పునరుద్ధానదినం)నాడు తిరిగి లేవవడమే ఈ ఈస్టర్ యొక్క ప్రాముఖ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే నియమించాలి

**- జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శంకరరావు**



**కంభం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శంకరరావు తెలిపారు. ఆదివారం కంభం ఆపస్ కార్యాలయంలో జరిగిన మార్కాపురం జిల్లా ఉపాధ్యాయ సంఘ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శంకరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు కరువు భత్యం, ఐఆర్ మంజూరు చేయాలని, బకాయలన్నింటిని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరుతూ జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులందరికీ వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మాణించినట్లుతెలిపారు. ఈ సమావేశంలో వి.రమణయ్య, పి.కృష్ణయ్య, ఏ శ్రీకృష్ణ, కేవి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం వార్త



## ఘనంగా ఈస్టర్ ప్రార్థనలు

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
క్రైస్తవుల ఆరాధ్య పర్వదినమైన ఈస్టర్‌ను ఆదివారం పెద్దదోర్నాల మండలంలోని పలు చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనమైన ప్రార్థనలు నిర్వహించారు. నశించుచున్న వారికి వెర్రితనముగాను రక్షించబడుతున్న క్రైస్తవులకు దేవుని శక్తిగాను ఆయన మరణం, సమాధి, పునరుత్థానం స్మరించుకుంటూ ప్రార్థనలు జరిపారు. ఏసుక్రీస్తు త్యాగం, ప్రేమక్ష క్షమా గుణాల ప్రాముఖ్యతను దేవుని సేవకులు ప్రభోదించారు. ఈస్టర్ పర్వదినం మనుషులకు ఆశ, శాంతి సమాధానం, నూతన జీవితానికి ప్రతీకగా నిలుస్తుందని పాస్టర్లు పేర్కొన్నారు. ప్రార్థనల అనంతరం విశ్వాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందాన్ని పంచుకొని వందనాలు తెలుపుకున్నారు.



# జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత**

**మార్కాపురం, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**
ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, భాజపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వై.రామచంద్రారెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ తదితరులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలిఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన గొప్పనాయకుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా సేవలందిస్తూ చట్ట సభల్లో తన ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. జీవితాంతం దళితుల అభ్యున్నతికే కృషి చేసిన మహానుభావుడని అన్నారు. నేటి తరం ఆయన చరిత్రను, కీర్తిని భావితరాలకు చేరవేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తర్వాత అంతటి ఖ్యాతిని గడించిన నాయకుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఇంకా అంటరానితనం కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్కరూ అలాంటి వివక్షను విడనాడాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ప్రేరణతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, రాజ్యాంగ నిర్మాణంలోనూ తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో శివనాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, జిల్లా మలేరియా అధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.






# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేధిక



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు చేసిన మహానేత అని కొనియాడారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలకే పండుగ ఈస్టర్

**- ఆర్ సీఎం చర్చి ఫాదర్ జాన్**



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
పండుగలకే పండుగ ఈస్టర్ పండుగ అని ఆర్ సీఎం చర్చి ఫాదర్ జాన్ పేర్కొన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని కతోలికా క్రైస్తవులు రైల్వే స్టేషన్ రోడ్డులో గల ఆర్సీఎం చర్చిలో కతోలిక క్రైస్తవులు శనివారం అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జాన్ సందేశం ఇస్తూ ఈస్టర్ పండుగను క్రీస్తు పునరుత్థాన పండుగ అని కూడా అంటారన్నారు. చరిత్రలో జరిగిన అతిగొప్ప అద్భుతమైన కార్యము యేసుక్రీస్తు పునరుత్థానుడై లేవడమే అని అన్నారు. ఇంత గొప్ప అద్భుతాన్ని మనము చూడలేదు, భవిష్యత్తులో కూడా చూడబోము అని స్పష్టం చేశారు. అందువల్లనే ఈస్టర్ పండుగను పండుగలకే పండుగగా అందరూ జరుపుకుంటారన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన దీపకాంతుల నడుమ సెయింట్ ఆన్స్ చిన్నారుల పాటల గానాలతో పునరుత్థానుడైన క్రీస్తును స్మరించుకుంటూ ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, కన్య స్త్రీలు పీటర్ ఫీలో, సుపీరియర్ అఖిల, మేరీ జేని, మేరీ, ఉపదేశి మైకేల్ పెద్ద సంఖ్యలో కతోలిక క్రైస్తవులు అర్ధరాత్రి పూజలో పాల్గొని ఉత్తరుడైన క్రీస్తు దీవెనలు పొందారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

**- ఉప విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసరెడ్డి**



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని మార్కాపురం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాస రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో మార్కాపురం మండలం, పెద్ద నాగులవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం (ఎన్‌రోల్‌మెంట్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు పాఠాలు బోధిస్తున్నారన్నారు. సంవత్సరానికి మూడు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, నోట్ పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, జిల్లా కోశాధికారిబి.శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు యు.సుధాకరరావు, ఎస్‌కె బాదుల్లా, ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్‌కె ఇస్రత్, డి.విజయారెడ్డి, సీతామహాలక్ష్మి, ఏసురత్నం, కొమర వెంకటేశ్వర్లు, పి.జయరామిరెడ్డి, ఎస్.షాజిదా, యుటిఎఫ్ మార్కాపురం జిల్లాకార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, మార్కాపురం మండల ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజేష్, అధ్యక్షులు యలమందారెడ్డి, జెవివి జిల్లా అధ్యఓఉలు యు.వెంకట్రావు, సీనియర్ నాయకులు పి.ప్రభాకర్, ఓ.రవిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి కార్యక్రమం మార్కాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ చిరంజీవి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా బాబు జగ్జీవన్ రామ్ నిలిచారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధాని పదవిని అలంకరించి దేశానికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ

**- హసనాబాద్‌కు చెందిన వ్యక్తి మృతి**



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం చిన్నగుడిపాడుకు చెందిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం స్థానికంగా విషాధాన్ని నింపింది. కర్నూలు– గుంటూరు జాతీయ రహదారి జమ్మి దోర్నాల వద్ద ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్ళడంతో చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన ఒంటేరు పెద్ద ఆవులయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం తెల్లవారుజామున రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న వంటేరు పెద్ద ఆవులయ్యను వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనతో చిన్నగుడిపాడు గ్రామంలో విషాధ వాతావరణం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుక



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుక ఆదివారం మండల కేంద్రమైన దోర్నాలలో అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య పాల్గొని బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సన్నిధి కిషోర్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సింగా ఎర్ర బూసి, దోర్నాల మండలం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలకపాటి చెంచయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్ణకంటి వెంకటయ్య, డి.పెద్దబాబు, జడ్డా హనోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**- పోటాపోటీగా వైసీపీ, టీడీపీ నివాళులు**





**యర్రగొండపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్‌కు ప్రధాన రెండు పార్టీలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుగా నివాళులర్పించారు. తరువాత తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు నియోజకవర్గ ఇన్‌చార్జితో కలిసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్‌రామ్ అని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆపార్టీ నేతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జాతికి చేసిన సేవలను శ్లాఘించారు. భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన సామాజికంగా జరిగే ఉద్యమాలలో కీలకంగా వ్యవహారించిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకులా ముసాలారెడ్డి, ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. భారతరత్న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను ఉప్పుగుండూరులో సొసైటీ చైర్మన్ కాట్రగడ్డ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తేళ్ళ మనోజ్‌కుమార్ పలువురు టీడీపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ బాబూజీ గా ప్రసిద్ధి చెందిన బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాట్రగడ్డ చంద్రబాబు, టీడీపీ సీనియర్ నాయకులు కనగాల కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, బంగారు బాబు, గోగినేని శేషగిరి, నల్లూరి మోహన్‌రావు, కంపెనీ పెద్దబాయి , కత్తి పవన్, నక్కల శ్రీకాంత్, ఉసురుపాటి నాగేశ్వరరావు, కృపారావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ వేడుకలు



**కొనకనమిట్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
మండలంలో సిద్ధవరం కొండపైన కొనకనమిట్ల, ఎదురాళ్లపాడు, నాగరాజుకుంటతో పాటు పలు గ్రామాలలో ఈస్టర్ పర్వదిన వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిద్ధవరం కొండకు ఉదయమునే పొదిలి, సిద్ధవరం పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. పాస్టర్లు రెవ గొంగటి సురేష్ కుమార్, రావినూతల రాజారావులు క్రీస్తు పునరుత్థానం ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కొనకనమిట్ల షారోన్ తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ కోలా రవికుమార్, ఎదురాళ్ళపాడుకొండ దగ్గర పాస్టర్ రెవ గొంగటి కిషోర్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు గేయాలను ఆలపించారు.

## వివాహ వేడుకలో గంగసాని



**పామూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
ఉదయగిరి మాజీ ఏఎంసీ అలీ అహ్మద్ కుమారుడు షేక్ అన్వర్ వివాహ వేడులో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి మేకపాటి రాజారెడ్డి, పామూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మీ, మేకపాటి అభినవ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్ భాషా, ఏలిక అచ్చయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య, అంబాల సుబ్బారెడ్డి, షేక్ కాలేషా, మన్నెం మాధవ, మాల్యాద్రి, షేక్ బారా షరీఫ్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

8_8.qxd 4/5/2026 11:48 PM Page 1



# జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నివాళులు



**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే అబ్దుల్ కలాం, హెచ్‌ఎం పాడు మండల అధ్యక్షుడు బలసాని కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల రాజశేఖర్, ఎస్‌కేఎం పీరా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వానికి ప్రతీక జగ్జీవన్‌రామ్

## - యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులు



**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మాజీ ఉపరాష్ట్రపతి బాబుజగ్జీవన్‌రామ్ జీవితం సేవ, సమానత్వం, న్యాయం అనే విలువలకు ఆదర్శమని యూటీఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాజా రహమతుల్లా అన్నారు. ఆదివారం కనిగిరిలోని పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి, యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాము మాట్లాడుతూ ఆయన సాదాసీదా జీవనశైలి, నిజాయితీ, ప్రజల పట్ల నిబద్ధత వల్లే ప్రజాదరణ పొందారని తెలిపారు. జగ్జీవన్‌రామ్ సమానత్వానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్షమూర్తి, మాలకొండారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు షేక్ జిలాని, కనిగిరి మండల అధ్యక్షుడు ఎం.కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం, కోశాధికారి బాలకృష్ణారావు, హెచ్‌ఎం పాడు మండల ప్రధాన కార్యదర్శి ఎం.బ్రహ్మయ్య, వెలిగండ్ల ప్రధాన కార్యదర్శి శేషగిరి, బోయళ్ళ మల్లిఖార్జున్, దొంతు రాము, వెంకటరామిరెడ్డి, షేక్ ఖాశీం షరీఫ్, టి.రాజేష్, ఆర్.కాశయ్య,షేక్ షాహిద్, పబ్బులేటి శ్రీనివాసులు,సీనియర్ నాయకులు డి.సత్యనారాయణ, ఉండేలా కొండారెడ్డి, దగ్గుపాటి బ్రహ్మయ్య, రామయ్యతో పాటు నాలుగు మండలాల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జయంతి.. ఏపీటీఎఫ్ నేతల ఘన నివాళులు



**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కనిగిరిలో ఏపీటీఎఫ్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనసేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు పి.రాజ్‌కుమార్, మార్కాపురం జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే పొట్టేళ్ళ మాలకొండయ్య, రామ్మోహన్, ఒంగోలు వెంకటేశ్వర్లు, పొట్టేళ్ల బసవయ్య, జి.ప్రభాకర్, రాములు, జీకే, కేవీ సుబ్బయ్య, హేమంత్, హరీష్, ఎన్వీ నారాయణ, పెన్నా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

## - వైఎస్సార్‌సీపీ నివాళులు



**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన మహనుభావుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగాస్థానిక పార్కు వద్దఉన్న ఆయనవిగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన,అణగారిన వర్గాలపై ఉన్న అంటరానితనాన్ని రూపుమాపేందుకు జగ్జీవన్‌రామ్ కృషి చేశారని చెప్పారు. సమాజంలో సమానత్వం నెలకొల్పాలంటే విద్య ముఖ్యమని భావించి, అణగారిన వర్గాలకు విద్య, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో వైఎం ప్రసాద్‌రెడ్డి, అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, ఒకే రెడ్డి, గోపవపు బొర్రారెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, సిరువ గోవర్ధన్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, అయిమెల్ల నాగమణి, రాచపూడి మాణిక్యరరావు, వేసుపోగు గురుప్రసాద్, చింతగుంట్ల కిషోర్, షేక్ షకీలా, మద్దిశెట్టి భారతి, సుస్మిత, దేవకి రంగనాయకులు, డబ్బుకొటున రవికుమార్, మడతల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి లక్ష రూపాయల సహాయం





**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మార్కాపురం రాయవరం దగ్గర ఇటీవల బస్సు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలతో పాటు గాయపడిన కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ తరుపున నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు.కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి పంచాయతీ మందడాది వారిపల్లి గ్రామానికి చెందిన ఉప్పు రమాదేవి చనిపోవడంతో మృతురాలి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, రూ.1లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగేతమ్మిశెట్టి రుక్మిణి కుటుంబానికి రెండు లక్షలు, పునుగోడు గ్రామానికి చెందిన దేవుండ్ల రమణయ్య కుటుంబానికి లక్ష, లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీహరి గాయపడి చికిత్స పొందుతున్న కుటుంబానికి రూ.20వేలు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు ఈ సహాయం అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మడతల కస్తూరిరెడ్డి, అబ్దుల్ గఫార్,సూరసాని మోహన్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మండాది కృష్ణారెడ్డి,పోలక సిద్దారెడ్డి, కుమ్మరికుంట రవి, సేలం శివారెడ్డి, చిలంకూరి బ్రహ్మారెడ్డి,కొండా మాలకొండారెడ్డి,మండాది వెంకట సుబ్బయ్య,వేమన గురువారెడ్డి,మాలపాటి మాల్యాద్రి,కుమ్మరి వెంకటేశ్వర్లు,గాలిబోయిన నాగార్జున, రామచంద్రపు ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ప్రధాని మంత్రి జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**కనిగిరి, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**

భారతదేశ దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అన్నారు. 118వ జయంతి సందర్భంగా కనిగిరిలోని పోలీసు స్టేషన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితుల హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేసిన నాయకుడు జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జీపీ రామారావు, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ నాయకులు మీరావలి, ఏఐటీయుసీ నాయకులు ఖాశీం పీరా తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జయంతి.. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నివాళులు



**కనిగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా దివారం కనిగిరిలో పోలీసు స్టేషన్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అచ్చాల రవి, తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్, మాజీ కౌన్సిలర్ బుల్లా బాలబాబు, గోన బర్నబాసు, కొల్లూరి శ్రీనివాసులు, రీటా ఫయాజ్, పాతూరు నాగ, రామ సుబ్బారెడ్డి, చిరంజీవి, మూలే బ్రహ్మారెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పచ్చవ చంద్రశేఖర్, వెన్న శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**పామూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను పామూరులో ఈటీవీఎండీ ప్రకాశం జిల్లా కన్వీనర్ రాచూరి ఏలియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభు, రవి, అబ్రహం,ఎజ్రా,ప్రసాద్, రాజు,మహేష్, యేసేబ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్

## - గంగసాని



**పామూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్ అని పామూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. పామూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను వైసీపీనాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ అంటరానితనం,కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్ భాషా, ఎలికా అచ్చయ్య, జొన్నలగడ్డ గోవిందయ్య, తుపాకుల ఆంజనేయులు, పోతల రమేష్, సూరిపోగు మాల్యాద్రి, శ్రీరాం శ్రీనివాసులు, యాట రాఘవేంద్ర రేగులగడ్డ నాగరాజు, షేక్ సలీం సుర్తినేని రమణయ్య, పోతలు దానియేలు, బారా షరీఫ్, పఠాన్ రసూల్ ఖాన్, దేవేండ్ల గురు స్వామి, షేక్ పెద్ద రసూల్, పాలేటి ప్రేమ్ కుమార్,బత్తుల పుల్లయ్య, గాలంకి బాలకేశవులు, వెగ్గళం బాల బ్రహ్మాచారి, షేక్ కాలేషా, మానం ప్రసాద్, పఠాన్ రఫీ, బడబాగ్ని రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# గ్యాస్ ఏజెన్సీపై విచారణ చేపట్టాలి



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్న త్రోవగుంటకు చెందిన ధనలక్ష్మీ ఇండియన్ గ్యాస్‌ఏజెన్సీపై పౌరసరఫరాల శాఖ అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని నాగులుప్పలపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మనోజ్ కుమార్ మాట్లాడుతూ త్రోవగుంట ధనలక్ష్మీ ఏజెన్సీ నాగులుప్పలపాడు మండలం తదితరగ్రామాలు ఉన్నాయన్నారు. ఆ గ్రామాల్లోనిగ్యాస్ వినియోగదారులకు సక్రమంగా గ్యాస్ సరపరాచేయడం లేదని గత కొద్ది రోజుల నుండి ఇంటికే వినియోగించే గ్యాస్ సిలిండర్లను హోటల్స్ ఇతర వ్యాపారసముదాయాలకు మళ్లిస్తూ గ్యాస్ సిలిండర్ నుంచి కనీసం 3 లీటర్లు గ్యాస్ అక్రమ మార్గంలో తీసి సొమ్ము చేసుకుంటున్నారని కొంత మంది ప్రజలు నాకు ఫిర్యాదు చేస్తున్నారని ఆరోపించారు.యుద్ధం పేరు చెప్పి వినియోగదారులకు సక్రమంగా గ్యాస్ సిలిండర్‌లను అందించకపోవడంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బుక్ చేసిన 20రోజుల తర్వాత గ్యాస్ కోసం అడిగితే కేవైసీ చేయించుకోవాలంటూ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమ మార్గాలలో గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తు వినియోగదారులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. వినియోగదారులు తమ గోడు వినిపిస్తున్నారని అన్నారు. ధనలక్ష్మీ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో 1 ఇయర్ నుంచి గ్యాస్ నిల్వలు, డెలివరీలు ఇతర వివరాలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వారి అక్రమాలకు అడ్డుకట్ట వేసి పేద ప్రజలకు సక్రమంగాగ్యాస్ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని పార్టీకి చెడ్డపేరు వస్తుంది. ప్రభుత్వ అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని ఒక ప్రకటనలో మనోజ్ కుమార్ పేర్కొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుక



**దర్శి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

భారత మాజీఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘ నియోజకవర్గ అధ్యక్షులు నేరెళ్ల జాన్ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.ఆల్ప్రెడ్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు అట్లూరి రామారావు, దర్శి నియోజకవర్గం ఎంఆర్పీఎస్ అధ్యక్షులు గూడూరి యోగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఇత్తడి అశోక్, దళిత నాయకులు జి.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కొడవటికంటి ప్రశాంతి, న్యాయవాది ఇత్తడి జోషి, నంబూరి వెంకటరావు, రాచపూడి ఏసోబు, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంఘం మండల కమిటీ సమావేశం



**దర్శి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

రైతు సంఘం దర్శి మండల కమిటీ సమావేశం ఆదివారం చంద్రగిరి బలరామిరెడ్డి అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఏడుకొండలు మాట్లాడుతూ అమెరికాలో రైతాంగానికి 50 శాతం సబ్సిడీ ఇస్తున్నందున అక్కడ ఉత్పత్తి అయ్యే సరుకుల కంటే మన దేశంలో రైతాంగానికి మూడు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తున్నందున ఉత్పత్తి అయ్యే సరుకులకు ఖర్చు ఎక్కువ అని, 0శాతం సుంకాలలో అమెరికా నుంచి భారతదేశంలోకి వచ్చే ఉత్పత్తుల వలన భారతీయ రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. రైతు సంఘం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 12న ఒంగోలులో జరిగే రైతు సంఘం 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కనుమూరు నాగేశ్వరరావు, బండారు ఆంజనేయులు, సవలం బాల నారాయణ, కప్పల వెంకట కొండయ్య, కొంట్రగుంట ప్రభాకర్, సందు నరసింహారావు, ముండ్లమూరు మండల నాయకులు గంగినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆరామక్షేత్రం ప్రారంభం



**దర్శి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

దర్శిలోని ఆరామక్షేత్రాన్ని మానవత స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.రామచంద్రా రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చీదేళ్ళ బసవయ్య అధ్యక్షత వహించారు.దర్శి మానవత సంస్థ కు కేసరి రాంభూపాల్‌రెడ్డి బ్రదర్స్, పోతవరానికి చెందిన కోరె బాలరంగసాయి అనే వీరిరువురు రూ.1,60,000 విలువ గలచెరొక మార్చురీ ఫ్రీజర్ బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై రామచంద్రారెడ్డి ప్రసంగించారు. దాతలు రాంభూపాల్‌రెడ్డి, బాల రంగసాయిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే.యల్లమందారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి,చైర్మన్ దేవతి వరప్రసాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు రాటాల గోపి,అవ్వారు సుబ్బయ్య, ధనిరెడ్డి వెంకటరెడ్డి,గొర్రెపాటి వేణు,చింతా తిరుపతిరెడ్డి,వాకా జనార్ధన్‌రెడ్డి,ఖాదర్ మస్తాన్, బీవీరెడ్డి, రోషారావు, సంగు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొదిలిలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి



**పొదిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

పొదిలి ఏబీఎన్ కాంపౌండ్ ఆవరణలో మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధులు అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు అజారామము అని పలువురు నాయకులు వారి సేవలను గుర్తు చేశారు. తొలుత జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వి.సురేష్, కిరణ్, కే.అశోక్, బి.బెంజిమెన్, కే.సామ్యేల్, టి.నరసింహారావు, జి.నాగులు, భాస్కర్, ఆర్రెస్, ఐజక్, కిషోర్‌బాబు, ఎలీషా, ఆరోను, చైతన్య, సురేష్, అరుణ్, జి.చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఏప్రిల్ 5 ,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్‌లోని వెనకబడిన వర్గాల నుంచి ఆయన వచ్చారు అతను బాబుజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంట్లో 40ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆలిండియా డిప్రెస్ట్ క్లాస్ లీక్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1946లో జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి చిన్న వయసులో మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు ఈయన యొక్క స్ఫూర్తి పోరాటం మన యువతకు విలువలతో కూడినానాయకులకు నాయకత్వానికి ఒక మంచి ఆదర్శనీయుడు అని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్‌లు, నాయకులు తదితరులు జయంతి వేడుకలో పాల్గొని నివాళులు అర్పించారు.

# వైసిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**అద్దంకి, ఏఫ్రియల్ 5, ప్రభాతవార్త**

అద్దంకి వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఆదివారం అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదేశాలు మేరకు అద్దంకి వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, ఎల్ రవి, పరిమి ప్రసాద్, అంజిబాబు, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన వాక్ ఫర్ చీరాల





**చీరాల టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వన్ టౌన్ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో వాక్ ఫర్ చీరాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణ పుర వీధుల్లో హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాసీఐ సుబ్బారావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డుప్రమాదాలను గణనీయంగా తగ్గించు కోవచ్చన్నారు. వాహనదారులు హెల్మెట్,సీట్ బెల్టు వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే ఆక్రమణే.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలం మాయం



**చీరాల టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమాల పరంపర కొనసాగుతోంది. అక్కయ్యపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ కోఆపరేటీవ్ సొసైటీకి చెందిన కాలువ కట్ట స్థలం ప్రజా ప్రతినిధుల అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోతున్నా సంబంధిత అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఈ కాలువ కట్ట స్థలం ప్రభుత్వానికి చెందినది. అయితే కొంతకాలంగా కొందరు ప్రభాశీల వ్యక్తుల అనుచరులు ఈభూమిని ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇది పబ్లిక్ ఉపయోగం కోసం ఉంచిన స్థలం కావడంతో ఆక్రమణల వల్ల భవిష్యత్తులో సాగు నీటి సరఫరా కాలువ నిర్వహణకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రభావశీలుల ఒత్తిడి వల్లే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అనిపిస్తోంది అని కొంత మంది గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఆదమరిస్తే ఆక్రమణే అన్నట్టుగా అధికారుల నిర్లక్ష్యం ఆక్రమణదారులకు అవకాశంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి, ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ని ఫోన్ లో వివరణగా అడగ్గా ఆ స్థలం ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కి సంబంధించిందని అక్కయ్యపాలెం లిఫ్ట ఇరిగేషన్ కో ఆపరేటివ్ సొసైటీ వారు అందులో వారి అవసరాల నిమిత్తం ఏమైనా నిర్మించుకుంటున్నారేమోయ అని పంచాయతీకి సంబంధం లేదని ఆ స్థలం ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కి సంబంధించినదని వివరణ ఇచ్చారు.

# ప్రమాదాల నివారణకు శిరోరక్ష - ప్రాణ రక్ష ర్యాలీ



**వేటపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

శిరోరక్ష ప్రాణ రక్షా అని స్థానిక వేటపాలెం, చిన్నగంజాం ఎస్సైలు పి.జనార్ధన్, ఎస్.రమేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ సీఐ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మీప్రాణరక్షణ కోసం మీ కుటుంబం కోసం హెల్మెట్ ను ధరించుకో అన్న నినాదాలతో స్టేషన్ సిబ్బందితో, స్థానికులతో కలిసి హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని, పరిమితికి మించి ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా వారుప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, హెచ్‌సీలు, పీసీలు, స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జీఎఫ్‌ఎల్‌ఎస్ పోటీలలో ముండ్లమూరు విద్యార్థుల ప్రతిభ



**ముండ్లమూరు, జనవరి 5, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి జీఎఫ్‌ఎల్‌ఎస్ పోటీలలో ముండ్లమూరు విద్యార్థుల ప్రతిభ కనపరిచారు. మొత్తం 15 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో ముగ్గురు విద్యార్థులు ముండ్లమూరు మండలానికి చెందిన వారే కావటం విశేషం. 1వ తరగతిలో ఎంపీపీఎస్ జగత్‌నగర్‌కు చెందిన విద్యార్థి కే.రిషి జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు, 3వ తరగతిలో ఎంపీపీఎస్ కొమ్మవరం పాఠశాలకు చెందిన టి.లాలిత్య విద్మహి జిల్లా స్తాయిలో 3 వర్యాంకు, 4వ తరగతిలో ఎంపీపీఎస్ బృందావనంకు చెందిన విద్యార్థి దాసరి హృతిక్ జిల్లా స్థాయిలో 1వ ర్యాంకు సాధించినట్లు ఎంఈఓలు షేక్ కాలేషావలి, నూనె వెంకట సుబ్బయ్యలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని దర్శితో పాటు పలు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని చౌటపాలెం రోడ్డులో గల సీయోను ప్రార్ధన మందిరంలో పాస్టర్ గొంగటి జాన్ ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మాట్లాడుతూ సర్వ పాపుల నిమిత్తంసిలువలో తనప్రాణం అర్పించి, తిరిగి మూడవ రోజు ప్రాణంతో లేచిన దినాన్ని ఈస్టర్ అని అంటారని ఈస్టర్ యొక్కప్రత్యేకతను, క్రీస్తు పునర్జీవం కొత్త వెలుగులు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు భక్తి గీతాలతో క్రైస్తవ సోదరులు ఈస్టర్ జరుపుకున్నారు.

# కందుకూరులో జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

## - బాబూ జగజ్జీవన్‌రాం సేవలు చిరస్మరణీయం

## - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

భారత మాజీ ఉపప్రధాని డా॥ బాబూ జగజ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.కందుకూరు పట్టణం లోని ఆదివారం భారత మాజీ ఉపప్రధాని డా॥బాబూ జగజ్జీవన్‌రాం 119వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇందులోబాగంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి, చర్చిసెంటర్‌లో గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు కొనసాగిద్దామని సూచించారు. స్వాతంత్ర సమరయోధుడిగా దేశం కోసం జగజ్జీవన్ రామ్ పోరాడిన తీరును వివరించారు.కూటమి ప్రభుత్వ దళితులు,వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం,గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, పార్టీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, గురజాల బెంజిమన్, మట్టిగుంట శ్రీను, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, మెండా లెనిన్,దువ్వూరి రమేష్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పార్టీ నేతలు ఉప్పుటూరి శ్రీను, వంకాయలపాటి మాల్యాద్రి, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వడ్డెళ్ళ రవిచంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, చుండూరి శ్రీను, వంకదారి శ్రీను, గుమ్మా శివ తదితరులు పాల్గొన్నారు.

